3.7946

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA | Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA | Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 234 | సంపాదకీయం * | హైదరాబాదు ఆదివారం 25-11-90 | పుటలు: 8 | ఆదివారం అప్లోడపేదిక ధర: 1-75 పైసలు (ప్రమాణాంధ్రా సర్కులేషన్ పది పైసలు అదనం)

దరిద్రుల కంటనీరు తుడుస్తాం!

న్యూఢిల్లీ, నవంబర్ 24:

పెన్నులబారంతో క్రుంగిపోతూ అధిక ధరలక్రింద నలుగుతున్న కోట్లాది మంది వేదలకు ఉపశమనం కలిగించడానికి వెంటనే క్రొత్త చర్యలు తీసుకుంటామని, నూతన పారిశ్రామిక విధానాన్ని త్వరలోనే ఖరారు చేస్తామని ప్రధానమంత్రి శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

'పార్క్' నమాపేశాలలో పాల్గొని తిరిగి వస్తున్న సమయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడానికి ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని, కానీ ఆ చర్యలు ఏమిటో ఇప్పుడే చెప్పలేనని శ్రీ చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

వచ్చే సంవత్సరం ప్రవేశపెట్టే బడ్జెట్ ప్రతిపాదనలు పత్రిక ఇప్పుడే వెల్లడించలేమని ఆయన అన్నారు.

పారిశ్రామిక విధానం భవిష్యత్తులోనే ఉంటుందని, గత ప్రభుత్వాలాగా దీనిని ఎందుకు ఆలస్యం చేయలేదని ప్రశ్నించారు.

గల్ఫ్ సంక్షోభంవల్ల డీజిల్ కొరత, ద్రవ్యోల్బణం పెరిగిపోయాయని, దేశంలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణించిందని ఒక విలేఖరి ప్రస్తావించినప్పుడు, భారతదేశంలో మార్పిడులవంటివి అనేకం ఉన్నాయని, అందుకని సమస్యలు కూడా అట్లు మాత్రమే ఉంటున్నాయని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగానే కొన్ని నిర్ణయాలు తీసుకుంటామని ఆయన అన్నారు.

దేశం కష్టాలలోనుండి వ్యాయాభిస్తున్న ముందు శాంతిభద్రతల పరిస్థితిని ఆర్థిక పరిస్థితులతో సంబంధాలు ఉన్నాయని ఆయన అన్నారు.

దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యమిస్తారని అడిగి ప్రాధాన్యత క్రమం ఏదిలేదని, పరిష్కరించాల్సి ఉంటుందని, అలాగే శాంతిభద్రతల సమస్యను కూడా పరిష్కరించే అవసరం ఉన్నదని శ్రీ చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు.

ప్రస్తుత ఆర్థికసమస్యకు పరిష్కారం ఇప్పటికే ఇతర దేశాలనుండి తెచ్చుకున్న దిగుమతులవల్ల విదేశీ మారకద్రవ్యం చాలా తరలిపోతుందని చెప్పారు.

రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం దేశంలో చాలా ఆందోళన సృష్టించిందని, కనీస అవసరాలు అందని ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం కృషి చేయగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

పాకిస్తాన్‌తో ఎటువంటి రాజకీయమైన చర్చలు జరిపే విషయం ప్రధాన మంత్రి శ్రీ చంద్రశేఖర్ స్పష్టంచేశారు.

ఢిల్లీలో జరిగిన పార్క్ నమాపేశంలో పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ పాల్గొనడం ఒక ముఖ్యమైన పరిణామమని ఆయన అన్నారు.

చెన్నాకు మైసూరా రెడ్డి అల్టిమేటం
రాయలసీమ రాష్ట్రం కావాలి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 24:

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి రాయలసీమ ప్రాంతం నమన్యలను పరిష్కరించని పక్షంలో ప్రత్యేక రాయలసీమ రాష్ట్ర ఉద్యమాన్ని చేపడతామని రాయలసీమకు చెందిన ఇద్దరు కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.

శనివారంనాడు కాంగ్రెస్(ఐ) శానన సభ్యుడు డాక్టర్ ఎం.వి.మైసూరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీ గంగుల ప్రతాపరెడ్డి ప్రభుత్వ పతికా విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఒక వీడాది పాలనను పురస్కరించుకుని వచ్చేనెల 3వ తేదీన నిర్వహిస్తున్న వార్షిక కోత్సవాలలో రాయలసీమ అభివృద్ధికి ఒక నిర్దిష్ట మైన ప్రకటన చేయనిపక్షంలో వచ్చే నెల 10 వ తేదినుంచి 17వ తేదివరకు తాము నిరాహారదీక్ష హైదరాబాదులో జరుపుతామని తెలిపారు.

ప్రపంచ తెలుగుమహాసభలు నిర్వహిస్తున్న దృష్ట్యా రాయలసీమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి, 6 కోట్ల ప్రజల దృష్టికి తాము తీసుకురావడానికి ఈ నిరాహార నిరసనదీక్షను జరుపుతున్నామని, పార్టీతో ప్రమేయం లేకుండా అన్నిపార్టీలకు చెందిన రాయలసీమకు చెందిన ఎమ్మెల్యేలు, ఎం.పీ.లు, కాంగ్రెస్ పార్టీలోని సమ్మతి, అసమ్మతి వాదులు ఈ ఉద్యమానికి సహకరించవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

వచ్చేనెల మూడవతేదీలోపుగా రాయలసీమ-సమస్యల విషయంలో మరోసారి వినతిపత్రాన్ని ముఖ్యమంత్రికి సమర్పిస్తామని వారు తెలిపారు.

రాయలసీమ సమస్యలు, అభివృద్ధి విషయంలో గతంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి, డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వానికి, వివిధమైన తేడా లేదని ఈ రెండు ప్రభుత్వాల ధోరణి ఒకవిధంగా ఉన్నదని వారు చెప్పారు.

డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టినప్పటినుంచి రాయలసీమ సమస్యలను పలుసార్లు ఆయన దృష్టికి వినతి పత్రాలద్వారా, శానసనభలో ప్రస్తావించడం ద్వారా తీసుకువచ్చామని, రాయలసీమ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎం.పీ.ల నమావేశాన్ని ఏర్పాటుచేసి ఏవిధమైన పరిష్కారం ముఖ్యమంత్రి చేయలేదని వారు అన్నారు.

రాయలసీమ ప్రాంతం డిమాండ్లను గూర్చి వారు ప్రస్తావిస్తూ ఈ ప్రాంతంలో మైనర్ ఇరిగేషన్, రోడ్లు, విద్యుత్, తదితర రంగాల సమగ్ర అభివృద్ధికి శాశ్వత ప్రాతిపదికపై కరువు నివారణ సంస్థను ఏర్పాటు చేయాలని చట్టబద్ధమైన అధికారాలు ఈ సంస్థకు కల్పిస్తూ వేయికోట్ల రూపాయలను కేటాయించాలని కోరారు.

రాయలసీమ ప్రాంతంలో నంస్మేమ పథకాలకు అదనపు నిధులను ఇవ్వాలని గృహ నిర్మాణం, తదితర సంస్మేమ పథకాలను ఉద్ధుతం చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఆరు సూత్రాల పథకం అమలులో రాయలసీమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని వారు కోరారు.

ప్రభుత్వపరంగా రాయలసీమలో ఏవిధమైన అభివృద్ధి చెందలేదని, అభివృద్ధి ఏమైనా జరిగితే అది దైవవరంగానే జరిగిందని, తిరుమల తిరుపతిదేవస్థానం స్థాపించిన విశ్వవిద్యాలయాలు, వైద్యనంస్థలు, అదేవిధంగా పుట్టపర్తి శ్రీ సత్యసాయిబాబ నిర్వహిస్తున్న విద్య, వైద్య సంస్థలు మినహా ఇంకేవిధమైన అభివృద్ధి జరగలేదని వారు తెలిపారు.

ప్రస్తుతం అమలులోవున్న ప్రాజెక్టులలో శ్రీశైలం కుడికాలువ, తెలుగుగంగ, తుంగభద్ర సమాంతరకాలువ, కె.సి.కెనాల్ ఆధునీకరణ, మరికొన్ని మధ్య

(మిగతా 7వ పేజీలో)

జర్నలిస్టులపై దాడి: న్యాయమూర్తివిచారణకు
రాష్ట్రపతిఆదేశాలు

న్యూఢిల్లీ, నవంబర్ 24:

కేంద్రమంత్రి మండలి ప్రమాణస్వీకారోత్సవం సందర్భంలో పాత్రికేయులమీద భద్రతాసిబ్బంది జరిపిన దాడిమీద న్యాయవిచారణకు సుప్రీంకోర్టు ప్రస్తుత న్యాయమూర్తివికాసి, పదవీవిరమణచేసిన న్యాయమూర్తివికాసి నియమించవలసిన దిగా సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తిని రాష్ట్రపతి అభ్యర్థించారు.

మొదట్లో హోంశాఖతో దర్యాప్తు చేయించాలని భావించిన రాష్ట్రపతి తన నిర్ణయాన్ని మార్చుకుని సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని ఆదేశించారు.

చంద్రశేఖర్ మంత్రిమండలి సభ్యులు 32 మంది ప్రమాణస్వీకారం నందర్భంలో రాష్ట్రపతిభవన్‌లోని అశోకా హోలు వెలుపల భద్రతాసిబ్బంది విచక్షణారహితంగా పాత్రికేయులమీద దౌర్జన్యం జరిపిన సంగతి పాఠకులకు విదితమే!

చెన్నాబంధుప్రీతికిపరాకాష్ఠ: దేశం
30కోట్లభూమి కైంకర్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24:

నగరంలోని అతిఖరీదైన బంజారాహిల్స్ ప్రాంతంలోగల హకీంపేట గ్రామ పరిసరాల్లోని 30 కోట్ల విలువైన ప్రభుత్వస్థలాన్ని రాష్ట్రముఖ్యమంత్రి ఆశీర్వాదంతో, మాజీరెవిన్యూమంత్రి, ప్రస్తుత వ్యవసాయశాఖమంత్రి శ్రీ నమరసింహారెడ్డి సహకారంతో రంగారెడ్డి జిల్లాకు చెందిన రాష్ట్రమంత్రి శ్రీమతి ఉమా వెంకట్రామ్‌రెడ్డి, ఇతర బంధుగణం క్రైంకర్యం చేశారని తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ చంద్రబాబునాయుడు శనివారంనాడు జరిగిన పత్రికా విలేఖరుల నమావేశంలో ఆరోపించారు. దాని వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

సయ్యద్ అహ్మద్ నూరుద్దిన్ అనే వ్యక్తి ఈ స్థలాన్ని తనదిగా పేర్కొంటూ 1953లో కోర్టుకు దరఖాస్తు పెట్టుకున్నాడనీ, దాన్ని కోర్టు కొట్టివేసిందనీ, ఆ తర్వాత 1970లో తాను నూరుద్దిన్‌కి జి.పి.ఎా పేర్కొంటూ ఒక వ్యక్తి పిటిషన్ దాఖలు చేశాడనీ, దానికి అనుకూలంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందనీ, శ్రీ చంద్రబాబునాయుడు తెల్పారు. కానీ 1976 అక్టోబర్ 23నాడు మళ్ళీ ప్రభుత్వం తన ఆదేశాలను రద్దుపర్చి, ఆ స్థలాన్ని (సర్వే నెంబర్ 102;28ఎకరాలు) ప్రభుత్వస్థలంగా ప్రకటించిందని శ్రీ నాయుడు తెల్పారు. అయితే మళ్ళీ ఆ జి.పి.ఎ 1976లో హైకోర్టులో రిట్‌పిటిషన్ దాఖలు చేశాడనీ, దానిపై హైకోర్టు ఈ వ్యవహారాన్ని సంబంధిత అధికారులకు అప్పగించిందనీ, 1982లో ఈ వ్యవహారాన్ని చూస్తున్న జాయింట్ కలెక్టర్ ఆ జి.పి.ఎ. పిటిషన్‌ని మూడవసారి తిరస్కరించడం జరిగిందని శ్రీ చంద్రబాబునాయుడు తెలిపారు.

సయ్యద్ అహ్మద్ నూరుద్దిన్‌కి సంబంధంలేని స్థలంగా ఈ స్థలాన్ని 1965 నుండే సంబంధిత అధికారులు గుర్తించారనీ, అతని వద్ద ఎలాంటి నిరూపణ పత్రాలుకూడా ఉండవనీ, అసలు ఈ నూరుద్దిన్ అనే వ్యక్తి ఎవరో, ఇప్పుడెక్కడున్నాడోకూడా ఎవ్వరికీ తెలియదనీ, మొత్తం వ్యవహారమంతా నూరుద్దిన్ జి.పి.ఎ. అని చెప్పుకొనే వ్యక్తితో ముడిపడివుందనీ, అయితే ఈ జి.పి.ఎ వ్యవహారంలోకూడా విజం ఎంతో తెలియదనీ, దీనివెనుక ఒక భూబకాసురుల బృందం పనిచేస్తున్నదని శ్రీ చంద్రబాబునాయుడు తెలిపారు.

ఈ జి.పి.ఎ. మండి 1979లో "యమునానగర్ కో-ఆపరేటివ్ సొసైటీ" పేరుతో ఫై స్థలాన్ని కొన్నామని కొందరు చెబుతున్నారనీ అయితే దీనికికూడా అవకాశంలేదనీ, ఎందుకంటే 1979 నాటికి ఆ స్థలం ప్రభుత్వానిదనీ, మూడవ వ్యక్తిమండి ఆ స్థలాన్ని కొనే హక్కు ఎవరికీ లేదనీ, ఆ స్థలానికి "లేఔట్" కూడా లేదనీ, ఇవ్వాటి బాబు మైనస్ పాయింట్ అని చెప్పారు.

డీసెల్ కోత ఎత్తివేత

న్యూఢిల్లీ, నవంబరు 24:

హైస్పీడ్ డీజిల్ పంపిణీలో విధించిన పది శాతం కోతను ప్రభుత్వం పదిలిస్తూ ఒక ప్రకటన జారీ చేసింది. వ్యవసాయరంగానికి ప్రాముఖ్యతనివ్వాలని చమురు కంపెనీలను ఆదేశిస్తూ చమురు, రసాయన శాఖల సహాయమంత్రి శ్రీ సత్యవ్రత చతుర్వేదీ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసారు.

అకాలీలసమావేశంరద్దు

చండీగఢ్, నవంబర్ 24:

ఆదివారంనాడు ఆనందపూర్‌సాహెబ్‌లో జరపతలపెట్టిన వలు అకాళీ గ్రూపుల నమావేశాలన్నింటికి పంజాబ్ ప్రభుత్వం శనివారంనాడు రద్దు ఉత్తర్వులు జారీ చేసింది. నమావేశానికి సిద్ధమవుతున్న నాయకులపై నిఘా వుంచారు.

ముందు జాగ్రత్త చర్యలకు ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

శివశంకర్ ఇంట అసమ్మతి శంఖారావం
చెన్నారాజ్యానికి చరమగీతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24:

డిసెంబర్ మొదటివారంలోగా రాష్ట్ర నాయకత్వంలో మార్పురానున్నట్టు విశ్వాసనీయవర్గాల ద్వారా తెలిసింది.'

అసమ్మతివర్గానికి చెందిన రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు నల్లవరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఎన్.జనార్దన్‌రెడ్డి మరో 20 మంది శానసనభ్యులు శనివారం ఉదయం కేంద్రమంత్రి శ్రీ పి. శివశంకర్‌ను ఆయన నివాసంలో కలిసి పార్టీ నాయకత్వం మార్పు విషయమై చర్చించినట్లు తెలిసింది. గురువారం సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్ బయలుదేరే ముందు శ్రీ శివశంకర్ ఎఐసిసి(ఐ) అధ్యక్షులు శ్రీ రాజీవ్‌గాంధీని కలిసి కొద్దిసేపు రాష్ట్ర రాజకీయాలగురించి చర్చించినట్లు తెలిసింది. దీంతో అసమ్మతివర్గానికి చెందిన మంత్రులు, శానసనసభ్యులు శుక్రవారం నుంచి శ్రీ శివశంకర్ నివాసానికి వచ్చిపోతున్నారు.

శనివారం ఉదయం శ్రీ శివశంకర్‌ను కలసినవారిలో రాష్ట్రమంత్రులు శ్రీయుతులు ఎన్. శ్రీనివాసులరెడ్డి, ఎన్.జనార్దనరెడ్డి, శానసనభ్యులు శ్రీయుతులు అల్లుసుభాష్‌చంద్రబోన్, షబ్బీర్, మెదక్ నారాయణరెడ్డి పీరప్ప, అచ్యుతకుమార్, గురునాధరావు, వర్సిరెడ్డి, శ్రీయుతులు డాక్టర్ కుతూహలమ్మ, శ్రీమతి ఈటి విజయలక్ష్మి తదితరులు వున్నారు.

ఇదిఇల వుండగా రాష్ట్ర నాయకత్వం మార్పు విషయం శ్రీ రాజీవ్‌గాంధి ఆలోచిస్తున్నట్లు అసమ్మతినాయకుడు ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలిపారు. చెన్నారెడ్డి నాయకత్వంపై ఫిర్యాదుచేసేందుకు గత 11 రోజులుగా మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులరెడ్డి ఢిల్లీలో మకాం చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే. డాక్టర్ చెన్నారెడ్డి రాష్ట్రంలో పార్టీని, ప్రభుత్వాన్ని ఎంతగా భ్రష్టునట్టించింది రాజీవ్‌గాంధీ దృష్టికి తీసుకువెళ్ళినట్టు అసమ్మతినాయకుడు తెలిపారు.

గత నెలరోజులుగా మౌనం వహించిన అసమ్మతివాదులు కేంద్రమంత్రి శ్రీ శివశంకర్ గురువారం శ్రీ రాజీవ్‌గాంధీతో కొద్దిసేపు చర్చించి హైదరాబాద్‌కు రావడంతో అసమ్మతివాదుల్లో మరల ఉత్సాహం కన్పించింది. కడప పార్లమెంటు సభ్యులు ఢాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి నివాసంలో అసమ్మతి బలప్రదర్శన అనంతరం మారిన రాజకీయ పరిస్థితుల్లో అసమ్మతి చల్లబడిన సంగతి పాఠకులకు తెలిసిందే. శుక్రవారం నగరంలో కేంద్ర మాజీమంత్రి శ్రీ పి.శివశంకర్ నివాసంలో జరిగిన 'లంచ్' సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, హోజరవడం వీరరెడ్డి వురు గంటసేపు రహస్యంగా చర్చించడం మరో ప్రక్క అసమ్మతి శానసనభ్యులు శుక్రవారం నుంచి శ్రీ శివశంకర్ నివాసానికి వచ్చిపోతుండడంతో రాష్ట్రనాయకత్వంలో మార్పులు వచ్చే సూచనలు కన్పిస్తున్నాయి. నాయకత్వం మార్పుకు సమయం అసన్నమయ్యే కొద్ది మరికొంతమంది శానసనభ్యులు అసమ్మతివర్గంలో తప్పనిసరిగా కలుస్తారని, ప్రస్తుతం శ్రీ చెన్నారెడ్డికి అండగావున్న గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీమతి ఉమా వెంకట్రామిరెడ్డి కూడ సమయం వస్తే తప్పనిసరిగా అసమ్మతివర్గంలో చేరిపోతుందని అసమ్మతినాయకుడు ఒకరు పేర్కొన్నారు. ఎంతో రాజకీయ భవిష్యత్‌వున్న కాంగ్రెస్ నాయకులు వృద్ధ నాయకుని అంటిపెట్టుకుని తమ రాజకీయభవిష్యత్‌ను ఎవరు పాడుచేసుకోరని ఓ అసమ్మతి నాయకుడు తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

శినయ్యసమరోత్సాహం
'బాబు'లబెడద తప్పితేనేబాగు!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24:

కార్పొరేషన్ ఎదవులనాశించి చిన్న బాబు (శశిధర్‌రెడ్డి) పోత్సాహంతో క్యాబినెట్ మంత్రియైన తనమీద విమర్శలు చేసిన వందిమాగధులపై క్రమశిక్షణ చర్య తీసుకోవాలని పశుసంవర్ధకశాఖ మంత్రి శ్రీ ఎన్.శ్రీనివాసులరెడ్డి నేడు డిమాండ్ చేశారు. తాను శ్రీ చెన్నారెడ్డిని వ్యక్తిగతంగా ఎన్నడూ విమర్శించలేదని తనమీద ఏమైనా ఆరోపణలుంటే పత్రికాకెక్కకుండా అధిష్ఠానవర్గానికి చెప్పి డిండాల్సిందని చిన్న కొందరు కాంగ్రెస్ శానసనభ్యులు చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన విలేఖరులతో ఈవిధంగా అన్నారు. వందిమాగధులను ఈ విధంగా ప్రోత్సహించి, పార్టీలో క్రమశిక్షణను దెబ్బతీశారని ఆయన అన్నారు. తాను ఢిల్లీలో రాష్ట్ర అవసరాలకు సంబంధించిన వివిధశాఖలకు విజ్ఞాపన పత్రాలను అందజేశానని, తనతోబాటు పార్లమెంటు సభ్యులు శ్రీ వెంచలయ్యగూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని ఆయన చెప్పారు.

ప్రభుత్వఖర్చుమీద తాను ఢిల్లీలో ఉన్నట్టు అందుకు సంబంధించిన టి.ఎ, డి.ఎ.లు తాను తీసుకోవడంలేదని ఆయన స్పష్టం చేశారు.

ఇదేవిధంగా చిన్నబాబు న్యూయార్క్ నుండి కోఫ్‌కెమెరాన్ వరకు ప్రభుత్వ ఖర్చుతో తిరిగివుంటే, ఆ డబ్బు వసూలుచేస్తారా అని ఆయన ప్రశ్నించారు.

రాజకీయాల్లో బాబుల సంఘం అంతరిస్తేనే ప్రజాస్వామ్యం బతికిబట్టకడుతుందని శ్రీ శ్రీనివాసులరెడ్డి విమర్శించారు. ఆనాడు ఆ బాబు (నందమూరి బాలకృష్ణ) వేధించగా, ఈనాడు చినబాబు(శశిధర్‌రెడ్డి) తమను వేధిస్తున్నారని అన్నారు. అన్నట్టే బాబు రెవిన్యూశాఖను తీసివేయించగా మళ్ళీ బాబుగా నన్ను చెప్పారు. అయితే చినబాబును, తన చెంపాను మాత్రం అదుపులో వుంచాలని కోరారు.

చెప్పారు.

ఆనాడెప్పుడు శ్రీ పి.వి.నిగాని, శ్రీ వెంగళరావునుగాని వ్యక్తిగతంగా విమర్శించలేదని వారు అధికారంలో ఉన్నప్పుడు తాను ఇండిపెండెంట్ ఎం.ఎల్.ఎగా ఇండిపెండెంట్లు పోరంకు నాయకత్వం వహించినందువల్ల నిర్మాణాత్మకంగా విమర్శించానని చెప్పారు. వారిపై చర్య తీసుకోవాలని ఆనాడు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం వద్దకు పోలేదని చెప్పారు.

శ్రీమతి కుముద్‌బెన్‌జోషినికూడా వ్యక్తిగతంగా విమర్శించలేదని జోగినులకు పెళ్ళి చేసిన తర్వాత వారిని రాత్రిళ్ళవేళ నుంచి ఇళ్లకు పంపి ఉంటే బాగుండేదని మాత్రమే అన్నానని తెలిపారు. చినబాబు తన భార్యను, కొడుకునుకూడా వందిమాగధులతో తిట్టించారని చినబాబు భార్యను తాను చెల్లెలుగా చూస్తుంటే తన భార్యను ఆయన అక్కగా మాడలేకపోతున్నారని అన్నారు.

తాను అవినీతిపరుడినని పశుసంవర్ధకశాఖ ఇచ్చారని అంటున్నారని అనలు సంగతి చినబాబు ఆస్ట్రావిద్యాంసుడైన చంద్రమౌళిరెడ్డి పాడివిక్షేత్రమ నంస్థ అధ్యక్షుడుగా ఉన్నందువల్ల ఆయనపై తన వెత్తనం ఉండకూడదని ఈ శాఖ ఇచ్చారని చెప్పారు. తనను శ్రీ రాజీవ్‌గాంధీ మంత్రివర్గంలోకి తీసుకున్నారని ఆయనకే తాను విధేయుడినని అందుకే చినబాబు తన వందిమాగధులతో బురదచల్లిస్తున్నారని విమర్శించారు. తనకొడుకు, భార్య చెన్నంటే పైశ్లపై సంతకం చేయవన్నే-మ్మ ళు వచ్చి అబద్దమని, అది ఎమ్మార్కర్ ఇళ్లలో జరుగుతున్నదేమోకాని తన ఇళ్లకి కాదని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి ఆదుకు రాకీయంగా గురువుగంటే వారిని ఆయన రెండుపేల సంవత్సరం వరకు పదవిలో చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. అయితే చినబాబును, తన చెంపాను మాత్రం అదుపులో వుంచాలని కోరారు.

ఆటోడ్రైవర్‌తోసహాముగ్గురుహతం
అహింసానిలయంలో దారుణహింసాకాండ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24:

సికింద్రాబాద్ పాన్‌బజార్‌లో గల జైన మందిరం పూజారి శ్రీ రామ్‌లాల్ (40) చౌకీదార్ శ్రీ కొమరయ్య (50) లను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అతిదారుణంగా కత్తులతో పొడిచి హత్య చేశారు దుండగులను ప్రతిఘటించిన పూజారి కొడుకు దినేష్ (17)కత్తిపోట్లకు గురై సికింద్రాబాదు గాంధి ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నారు. అతని పరిస్థితి ఆంతోషకరంగా వుందని డాక్టర్లు తెలిపారు.

పోలీసుల కథనం ప్రకారం శనివారం ఉదయం సుమారు ఐదున్నర గంటలకు పూజారి హత్య చేయబడినట్టు సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే దుపంకాలి పోలీసు ఇన్స్‌పెక్టర్ శ్రీ డి.వి. శేషగిరిరావు సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీ యం. జయరావు జైన మందిరంకు వెళ్లి మృతదేహాలను గాంధి ఆసుపత్రికి తరలించారు. రక్తపు మడుగులో కొనవూపిరితో వున్న పూజారి కొడుకు దినేష్‌ను వెంటనే చికిత్సకోసం గాంధి ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు వెంటనే దినెష్‌కు ఆపరేషన్ చేసినట్టు తెలిపారు. అతని పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్టు అధికారులు తెలిపారు. దినేష్‌కు స్పృహ వస్తే తన నంబంధం ఎలా జరిగిందో తెలుసుకోవడం కష్టం అని పోలీసులు అంటున్నారు. నిందితుల్ని పోలీసు జాగిలాలు రంగంలోకిదించారు. వేలిముద్రల నిపుణులు, మర్డర్ టీమ్ పోలీస్ బృందం, స్పెషల్ బ్రాంచి పోలీసులు నగర వేరవిశేషక విభాగం పోలీసు రంగంలోకి దిగి దర్యాప్తు చేస్తున్నారు.

హత్యకు నిరసనగా జంటనగరాలలో [illegible] మూసివేశారు.

[illegible] ఇష్టాగోష్ఠి [illegible] పోలీసు ఇవ్వగలవని, [illegible] నంబంధాలు [illegible] ఎటువంటి [illegible] అవసరం లేదని [illegible] ప్రశ్నకు సమాధా [illegible]



సికింద్రాబాద్ జైన్‌మందిరంలో జరిగిన హత్యాకాండకు నిరసనగా రాస్తారోకో

మండలాలరద్దు వద్దంటే వద్దు!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24:

మండలాల వ్యవస్థ రద్దు పట్ల ప్రజల్లో వ్యతిరేకత కనిపిస్తున్నదని, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి.హనుమంతరావు శనివారం మధ్యాహ్నం ఇక్కడ విలేఖరులతో గోష్ఠిలో మాట్లాడుతూ తెలియచేసారు. జనచైతన్యయాత్ర సందర్భంగా మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పర్యటించి వచ్చిన అనంతరం శ్రీ హనుమంతరావు ఈ విషయం వెల్లడించారు.

ప్రజల మనోభావాలు గురించి తాను ముఖ్యమంత్రి 'డాక్టర్ చెన్నారెడ్డికి వివరించగలమని శ్రీ హనుమంతరావు అన్నారు. మండలాల ఏర్పాటువల్ల ఇప్పుడిప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయనీ, తాలూకాలు వస్తే అభివృద్ధి కార్యక్రమాలు కుంటువడతాయనే అభిప్రాయం ప్రజలు వెలిబుచ్చుతున్నారని ఆయన చెప్పారు.

గ్రామ పరిపాలనాధికారుల నియామకం కంపట్ల ప్రజలు నుముఖంగా వున్నారనీ, అయితే ఈ పదవులకు రద్దు అయిన గ్రామాధికారులను తిరిగి నియమించే విధానంపట్ల వ్యతిరేకంగా వున్నారని శ్రీ హనుమంతరావు చెప్పారు.

అన్ని జిల్లాలు పర్యటించిన తర్వాత ఉత్సాహంగా పనిచేసే కార్యకర్తలనుంచి గుర్తించి, డి.సి.సి.లు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకులు రావడంపట్ల నాలుగు జిల్లాల్లో ప్రజల్లో, కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం కనిపించిందని, నాయకులు రావడంలేదనే బాధ వారిలో వుందని శ్రీ హనుమంతరావు పేర్కొన్నారు. కాంగ్రెస్ శానసనభ్యులు కూడా ప్రజల్లోకి వెళ్లి నంబంధాలు ఏర్పరచుకొని, ప్రభుత్వ విధానాలను వివరించాలని ఆయన కోరారు.

నక్సలైట్ కార్యకలాపాలు జరుగుతున్న జిల్లాలకు శానసనభ్యులు, వివరకు నర్సంపేట్‌లు వెళ్ళలేకపోతున్నారని ప్రజలు చెప్పారు.

ఆటోడ్రైవర్‌హత్య
ఆటో, టాక్సీలు బంద్

ఇది ఇలావుండగా శుక్రవారం రాత్రి అల్వాల్ నమీపంలో గుర్తు తెలియని కొందరు వ్యక్తులు ఆటోడ్రైవర్‌ను కత్తితో పొడిచి ఆ తర్వాత పెట్రోలు పోసి నిప్పంటించి హత్య చేశారు.

ఆటో డ్రైవర్ హత్యకు నిరసనగా సుమారు వెయ్యిమంది ఆటో, టాక్సీ డ్రైవర్లు సికింద్రాబాదులో వల్లజెండాలు ధరించి నిరసన ప్రదర్శన జరిపారు. ఈ కారణంగా నగరంలో ఆటోలు, టాక్సీలు బంద్‌ను పాటించాయి. అల్వాల్ ప్రాంతంలో రాత్రిపూట విధించిన 144 సెక్షన్ ఎత్తి వేయాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు

పోలీసుల కథనం ప్రకారం, నమాచార ఆటోడ్రైవర్ల కథనం ప్రకారం శుక్రవారం గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద ఆటోను బాడుగకు మాట్లాడుకొని అల్వాల్ వైపు వెళ్ళినట్టు తెలిపారు. అల్వాల్ చేరిన తర్వాత ఆటోడ్రైవర్ శ్రీ నయ్యుద్దిన్ (35) ప్రయాణికులను కిరాయి అడిగినందుకు ఆ వ్యక్తులు శ్రీ జలా

(మిగతా 7వ పేజీలో)

హన్మంతరావు మనోగతం

రని, ఈ విషయంకూడా ముఖ్యమంత్రి దృష్టికి తెస్తామని ఆయన అన్నారు. నక్సల్ ప్రాంతాలలో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలుచేయ